
స్థానిక యువకులతో మాట్లాడుతున్న రవికుమార్ యాదవ్


నానక్‌రాంగూడలో మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ప్రచారం

శేరిలింగంపల్లిలో బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరు

- మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్
- చురుగ్గా ప్రచారం చేసిన బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్

గచ్చిబౌలి/రాయదుర్గం: శేరిలింగంపల్లిలో బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరని శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే ఎం.భిక్షపతియాదవ్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ అభ్యర్థి ఎం. రవికుమార్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. గచ్చిబౌలి డివిజన్‌లోని బసవతారకనగర్, కేశవ్‌నగర్, గోపన్‌పల్లితాండా, ఎన్టీఆర్‌కాలనీలో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి ఆయన బీజేపీ ఎన్నికల ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అవినీతి పాలనను అంతమొందించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. తొమ్మిదేళ్ళుగా అధికారంలో ఉన్న నాయకుల కబ్జాలకు అంతేలేకుండా పోయిందన్నారు. కబ్జాదారులను తరిమి కొట్టాలని సూచించారు. గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో ఎక్కడ చూసినా భిక్షపతియాదవ్ చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అనంత్‌రెడ్డి, వసంతకుమార్‌యాదవ్ హన్మంత్‌నాయక్, తిరుపతి, కిషన్‌సింగ్, కృష్ణ, వెంకటేష్, గంగాధర్, ఈశ్వర్,శ్రీనివాస్, రాజు, యాదయ్య, స్థానికులు పాల్గొన్నారు.


భెల్ టౌన్‌షిప్‌లో రవికుమార్‌యాదవ్ ప్రచారం

రాయదుర్గం మల్కంచెరువు వద్ద ..

రాయదుర్గం మల్కంచెరువు వాకింగ్ ట్రాక్‌లో వాకర్స్‌తో బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి కలిసి నడుస్తూ వారితో గురువారం ఉదయం మాట్లాడారు. బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని, కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అంజయ్యనగర్‌లో..

కొండాపూర్ డివిజన్ అంజయ్యనగర్‌లో బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను స్వయంగా కలుసుకొని బీజేపీ కరపత్రాలను అందిస్తూ బీజేపీకి ఒక్క అవకాశం కల్పిస్తే శేరిలింగంపల్లికి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం, ఇతర మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశాభివృద్ధి

ఎం.రవికుమార్ యాదవ్ భెల్ టౌన్‌షిప్‌లోని గ్రౌండ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వాకర్స్‌ను కలిసి ఎన్నికల్లో బీజేపీ ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.


అంజయ్యనగర్‌లో బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్‌కు హారతి పట్టి బొట్టు పెడుతున్న మహిళ



రాయదుర్గంలోని మల్కంచెరువు వాకింగ్ ట్రాక్‌లో వాకర్స్‌తో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్

భెల్‌ను కాపాడింది కేసీఆరే

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- గూడెంకు మద్దతు ప్రకటించిన కార్మిక సంఘాలు
- 23న పటాన్‌చెరులో సీఎం కేసీఆర్ బహిరంగ సభ


కార్మిక సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: దేశంలో 80 శాతం ఉన్న కార్మిక లోకానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పెనుముప్పుగా మారుతున్నాయని, 60 ఏళ్ల పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ పారిశ్రామిక రంగాన్ని కుదేలు చేసిందని, కార్మిక రంగానికి సీఎం కేసీఆర్ పెద్దన్నగా నిలుస్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో 2 లక్షలకు పైగా కార్మికులు వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్నారన్నారు. వారి ఆర్థిక అభ్యున్నతికి సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటున్నామని తెలిపారు. దేశానికి ఖ్యాతి తెచ్చిన బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, ఓడీఎఫ్ పరిశ్రమలకు కేంద్రం వర్క్ ఆర్డర్లు ఇవ్వకుండా వాటిని నిర్వీర్యం చేయడంతో పాటు వాటికి సంబంధించిన ఆస్తులను ప్రైవేటుపరం చేస్తోందని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, కనీస వేతనాల సలహామండలి మాజీ చైర్మన్ రామ్మోహన్‌రావు, టీవీ రావు, నర్ర భిక్షపతి, వరప్రసాద్ రెడ్డి, దామోదర్ రెడ్డి, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, అంజయ్య పాల్గొన్నారు.

జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అన్ని వర్గాల ప్రజల సమగ్ర అభివృద్ధే బీఆర్‌ఎస్ పార్టీ లక్ష్యమని పటాన్‌చెరు బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి రామచంద్రాపురం డివిజన్‌లోని పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ పరిధిలోని మూడు డివిజన్‌లను రూ.కోట్ల నిధులతో అభివృద్ధి చేశామన్నారు. తాగునీటి సమస్యతో ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు డివిజన్‌లలో మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తోందన్నారు. తనను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

అణగారిన వర్గాల మద్దతు బీఆర్‌ఎస్‌కే

పటాన్‌చెరు: పోరాడి సాధించుకున్న తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతీపల్లె అభివృద్ధి పథంలో పయనిస్తోందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, సర్పంచ్‌లు కృష్ణ, ఉపేందర్, వైస్ ఎంపీపీ సునీత సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

సంక్షేమాన్ని చూసి పట్టం కట్టండి

పటాన్‌చెరు టౌన్: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయాలని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకుడు విజయభాస్కర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం పట్టణంలోని పోచమ్మ బస్తీలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అభివృద్ధి ప్రదాతకే మా మద్దతు

పటాన్‌చెరు టౌన్: ప్రజల కష్టసుఖాల్లో వెన్నంటి నిలుస్తూ, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న పటాన్‌చెరు అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి పట్టణంలోని చైతన్య కాలనీ, అంబేద్కర్ యువజన సేవా సమితి సభ్యులు ఏకగ్రీవ మద్దతు ప్రకటించారు. గురువారం కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లుగా ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకొని ముందుకు సాగుతుంటే, ప్రతిపక్ష పార్టీలు నేడు అభివృద్ధి చేస్తామంటూ ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు.

బీఆర్‌ఎస్ నేతల విస్తృత ప్రచారం

జిన్నారం(పటాన్‌చెరు): మండలంలోని ఊట్ల, సోలక్‌పల్లి, జిన్నారం గ్రామాలతో పాటు గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి, దోమడుగు, అన్నారం గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్ రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, గుమ్మడిదల జెడ్పీటీసీ కుమార్ గౌడ్, నాయకులు వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి


పాన్‌మక్తా, మస్తాన్‌నగర్ రాధేనగర్‌లో ప్రచారంలో పాల్గొన్న కొండాపూర్ కార్పొరేటర్ హమీద్‌పటేల్


ఇందిరానగర్‌లో ప్రచారంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా

ధరణినగర్‌లో ముంపు సమస్యను పరిష్కరించాం

బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీ


పాపిరెడ్డి కాలనీలో ఆరికెపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రచారం

ఆల్విన్‌కాలనీ: ఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి గురువారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఆలివ్యన్‌కాలనీలోని శ్రీహనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆల్విన్‌కాలనీ ఫేజ్ 1, 2, తులసినగర్, ధరణినగర్, చక్రధరి నగర్, వెంకట పాపయ్య నగర్, కాకతీయ నగర్, పంచమి కాలనీ, ఎల్లమ్మబండలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ఎల్లమ్మబండలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ రూపు రేఖలు మార్చామన్నారు. అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. ధరణినగర్ వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని, అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో 9 వేల కోట్ల రూపాయల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. అత్యధికమంది నివసిస్తున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితిల్లో ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టు ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగే విధంగా ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 10 పనులకు 9 పనులు పూర్తి అయ్యాయని, మరోకటి పురోగతిలో ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

గులాబీ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలి
అరికెపూడి శ్యామల దేవి

హఫీజ్‌పేట్ : రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గులాబీ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ సతీమణి శ్యామల దేవి పిలుపునిచ్చారు. గురువారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన నిరుపేదలకు సంక్షేమ పథకాలు, వృద్ధులకు ఫింఛన్లు, రైతులకు రైతు బంధు, రైతు బీమా, 24 గంటల నిరంతర విద్యుత్, ఇంటింటికి నల్లా నీళ్ళు వివిధ రకాల పథకాలే రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ నియోజకవర్గం అభివృద్ధి చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.


గోకుల్ ప్లాట్స్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న శ్యామలదేవి

బీఆర్‌ఎస్ ప్రచారానికి అనూహ్య స్పందన

రాయదుర్గం: బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలకు అనూహ్యస్పందన వస్తోందని గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పేర్కొన్నారు. గురువారం ఇందిరానగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు బీఆర్‌ఎస్ నాయకులకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొమ్మిదిన్నరేళ్ళ కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీ, గాంధీ గెలుపునకు శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలువడం ఖాయం

గచ్చిబౌలి: భారీ మెజార్టీతో అరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా గెలువడం ఖాయమని కొండాపూర్ కార్పొరేటర్ హమీద్‌పటేల్ ధీమా వ్యక్తం చేశారు. కొండాపూర్ డివిజన్‌లోని రాయదుర్గం పాన్‌మక్తా, సాయినగర్, దర్గా, రాధేనగర్, మస్తాన్‌నగర్ వంటి ప్రాంతాలలో బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గడపకు ఒక సంక్షేమ పథకం అందని ఇల్లు లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర దిశాదశ రూపం మార్చి అభివృద్ధి పథంలో తీసుకొని వెళుతున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రజల జీవితాల్లో వారికి భరోసా కల్పించిన ఘనత కూడా సీఎం కేసీఆర్‌దేనన్నారు. కార్యక్రమంలో నాయకులు అదిల్ పటేల్, రమేష్ పటేల్, బలరామ్‌యాదవ్, మీనా, కరీంలాలా, మల్లెల శ్రవణ్‌యాదవ్, మహేష్‌యాదవ్, సురేష్ యాదవ్ పాల్గొన్నారు.

అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసే వ్యక్తి

హఫీజ్‌పేట్ : శేరిలింగంపల్లి నియోజకవర్గాని అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసే వ్యక్తి ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ అని కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్‌నగర్, ఇక్రిశాట్ కాలనీ, కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్ తదితర కాలనీలలో గురువారం డివిజన్ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డితో కలిసి కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి ఆహర్నిశలు కష్టపడే వ్యక్తిని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు రఘుపతి రెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, రవీందర్‌రావు, గురుచరణ్ దూబె పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గాంధీని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటాం..
కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని జై భారత్‌నగర్‌లో గురువారం బీఆర్‌యస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ గెలుపు కోసం ఇంటింటి ఎన్నికల ప్రచారంలో స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్‌యస్ పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు.

బీఆర్‌యస్ పార్టీ కార్యాలయం ప్రారంభం...

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట, భాగ్యనగర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన బీఆర్‌యస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి హాజరై ప్రారంభించారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం

శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ ధీమా

గచ్చిబౌలి: కాంగ్రెస్ పార్టీకి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పూర్వ వైభవం తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గచ్చిబౌలి డివిజన్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రస్తుత ఎన్నికల సందర్భంగా ఏ కాలనీ, బస్తీకి వెళ్ళినా ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూస్తుంటే శేరిలింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు కోరిన విధంగా అభివృద్ధి పనులను చేపడతామన్నారు. శేరిలింగంపల్లి రూపురేఖలే మార్చి వేస్తానన్నారు. అవినీతి, అసమర్థ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌ను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న దృశ్యం

బీఆర్‌యస్, బీజేపీ కాంగ్రెస్‌లో చేరిన యువకులు

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్ డివిజన్ ఈనాడు కాలనీ నుంచి భారీ సంఖ్యలో యువకులు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పల ఏకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెద్దిరాజుల పుష్పందర్, మోసెస్, చక్రి, మహిపాల్ వారి మిత్రబృందం కాంగ్రెస్ పార్టీలో గురువారం చేరారు. వారందరికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నదన్నారు. బీఆర్‌యస్ అసమర్థ పాలన కారణంగా యువకులు మద్యం, జూదం, డ్రగ్స్‌కు బానిసలవుతున్నారని, దీంతో వారి భవిష్యత్ నాశనమవుతోందన్నారు.


కరపత్రాలను పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్

ఎన్నికల కార్యాలయం ప్రారంభం

ఎల్మమ్మబండ పీజేఆర్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్‌ప్రారంభించారు. అనంతరం పలువురు నాయకులు, కార్యకర్తలు, యువకులు జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

అన్ని కులాలు, మతాలకు అండగా కాంగ్రెస్ పార్టీ

హఫీజ్‌పేట్ : కులాలకు, మతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ ఉందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ కిన్నెర హోటల్‌లో పాస్టర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అతిపెద్ద పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ దేశం కోసం ప్రాణాలను అర్పించిందన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా పార్టీ ఉందన్నారు. పాస్టర్ అసోసియేషన్ తనను పిలిచి మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. రానున్న రోజుల్లో పాస్టర్ల సమస్యలు పరిష్కరిస్తానన్నారు.

కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవండి

హఫీజ్‌పేట్ : హస్తం గుర్తుకు ఓటు వేసి...కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.రఘునాథ్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్‌లో ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రజలకు అబలు చేయగలిగే పథకాలు, హామీలనే తమ ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టామన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు సామాన్యులకు అందనున్నాయన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శాంతయ్య, ఉమామహేశ్వరరావు, నరేందర్ గౌడ్, సందీప్‌గౌడ్, సుదర్శన్ పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌ను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం


ఎన్నికల ప్రచారంలో జగదీశ్వర్‌గౌడ్